8
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, అక్టోబర్ 01, 2025

# దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన ఆర్యసమాజం

- రంగలీల మైదానంలో ఏర్పాటు
- మైసూర్ ను తలపించేలా నిర్వహణ
- దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దసరా ఉత్సవాలు అంటేనే కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ పెట్టింది పేరు. ఆ ఉత్సవాలను చూడటం మరింత ప్రత్యేకం. ఎన్నో ఏళ్లుగా అక్కడి రాజ వంశస్థులు దసరా ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. మైసూర్ ప్యాలెస్‌ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలకంరిస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు, వివిధ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దసరా ఉత్సవాలను తిలకించేందుకు చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాలనుంచి పర్యాటకులు పెద్దఎత్తున మైసూర్ చేరుకుంటుంటారు. అయితే ప్రజలను జాగృతం చేయడంతోపాటు వైదిక ధర్మాన్ని కాపాడాలన్న లక్ష్యంతో ఆర్యసమాజం రంగలీల మైదానం వేదికగా దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టింది.

## 1960లోనే ప్రారంభం..

రంగలీల మైదానంలో దసరా ఉత్సవాలు 1960లోనే ప్రారంభమైనట్లు ప్రచారం సాగుతోంది. దీనికి ఖచ్చితమైన ఆధారాలు లేకపోయినా మన పూర్వీకులు ప్రతి ఏడు రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించేవారని చెబుతున్నారు. ఆర్యసమాజ్ ప్రముఖ్ ఒకరు గుర్రంపై ఓంకారం జెండాతో ఉర్సు శివాంజనేయ దేవస్థానం నుంచి ఊరేగింపుగా బయలు దేరేవారు. వారి వెంటే పలువురు ప్రముఖులు కాలినడకన రంగలీలా మైదానంలోని ఉర్సు గుట్టకు చేరుకునేవారు. అక్కడే రావణాసురుడి చిత్ర



పటాన్ని పెట్టి తుపాకితో కాల్చేవారు. తుపాకి తూటాలు పేలగానే రావణాసురుడి చిత్ర పటానికి చెందిన చిన్న ముక్కకోసం అందరూ పోటీపడేవారు. చిన్నపాటి ముక్క దొరికినా అది అదృష్టంగా భావించేవారు. దానిని జేబులో పెట్టుకుంటే అంతా కలిసొస్తుందని, దుష్ట శక్తులనుంచి రక్షించబడతారని ప్రజలు నమ్మేవారు. అందుకే రావణుడి ప్రతిమకు చెందిన చిన్నపాటి కాగితం ముక్కకోసం పోటీ పడేవారు.

## మూడు సార్లు దాసి రాజమల్లయ్య..

ఉర్సు ప్రాంతానికి చెందిన డాక్టర్ దాసి రాజమల్లయ్య 1969, 191, 1977 సంవత్సరాల్లో దసరా ఉత్సవాల్లో ప్రముఖ్యంగా వ్యవహరించారు. ఓంకా జెండా కడాకియా నినాదంతో ఆర్యసమాజీకులు, బ్రహ్మయజ్ఞం చేసి ఉర్సు శివాంజనేయ దేవస్థానం నుంచి రంగలీల మైదానం చేరుకునేవారు. ఓంకా జెండాతో గుర్రంపై డాక్టర్ దాసి రాజమల్లయ్యను అత్యంత భక్తి శ్రద్ధలతో ఉర్సు గుట్ట ప్రాంతానికి తొలుకొని వచ్చేవారు. ఉర్సు గుట్టకు చేరుకోగానే అక్కడే ఉన్న గుండుకు ఉన్న రావణాసురుడి చిత్రపటాన్ని తుపాకితో కాల్వడంతో ఉత్సవాలు ముగిసేవి. అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే ఈ కార్యక్రమంలో ఉర్సు, కరీమాబాద్, ఖిలావరంగల్ ప్రాంతాల ప్రజలే కాకుండా ఆర్యసమాజ్ పెద్దలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలను తిలకించేవారు.

## మైసూర్ ను తలపించేలా..

ఆ తర్వాత దసరా ఉత్సవాల నిర్వహణలో ఆర్యసమాజం వెనుకడుగు వేసింది. దీంతో స్థానికులే ఒక కమిటీగా ఏర్పడి ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించారు. కరీమాబాద్ లోని రామస్వామి గుడి నుంచి గుర్రపు బడ్డీలో సీతా సమేత రామ లక్ష్మణులు వచ్చి రావణాసురుడి చిత్ర పటాన్ని కాల్చడంద్వారా ఉత్సవాలను నిర్వహించేవారు. కాలక్రమేణా దాతల సహాయ సహకారాలతో మార్పులు సంతరించుకుని మైసూర్ తర్వాత అదే స్థాయిలో దసరా ఉత్సవాలను నిర్వహించేలా దసరా ఉత్సవ కమిటీ కృషి చేస్తోంది. భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు అనుగుణంగా అవసరాలను కల్పిస్తూ రోజు రోజుకూ దేదీప్య మానంగా రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## కమిటీదే ప్రధాన బాధ్యత..

రంగలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో దసరా ఉత్సవ కమిటీ శాయశక్తులా కృషి చేస్తోంది. ఉత్సవాలకు నెల రోజుల ముందునుంచే ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శింగా మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు దామెరకొండ వెంకటేశ్వర్లు, కత్తెరశాల వేణుగోపాల్, బత్తిని అఖిల్ గౌడ్, నాగపురి అశోక్, బిట్ల క్రాంతి, నాగపురి మహేశ్, నరిగె శ్రీను, గట్టు గోవర్ధన్, పొగాకు చిరంజీవి, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, మండ రాజు, బోరిగం నాగరాజు, ఎం.రాజశేఖర్, ఇలిసరపు పృద్వి, లక్కాకుల రాజు తదితరులు రావణ వధ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.




# ట్రై సిటీలో ట్రాఫిక్ ఆంక్షలు..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉర్సు రంగాలీల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల సందర్భంగా ట్రై సిటీలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి 3వ తేదీ ఉదయం 5 గంటల వరకు ఈ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. ఖమ్మం నుంచి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుంచి ఐనవోలు ఆర్చ్, వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లాలని పేర్కొన్నారు. అదే విధంగా కరీంనగర్ నుంచి ఖమ్మం వెళ్ళాల్సిన వాహనాలు కొత్తపేట, ఎనుమాముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లాలన్నారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుంచి వెళ్లేలా ఏర్పాటు చేశారు.

## పార్కింగ్ ప్రాంతాలు ఇవే..

ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం పలు ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. హనుమకొండ




హంటర్ రోడ్ నుంచి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, బీఆర్ నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర, ఆకుతోట ఫంక్షన్ హాల్, నాని గార్డెన్, జేఎస్ఎం స్కూల్ నందు మీ వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. కడిపికొండ నుంచి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్, ఆర్టీఓ జంక్షన్ నుంచి వచ్చే వాహనాలు లవ్లీ ఫంక్షన్ హాల్ ఒపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయాలని, కరీమాబాద్ నుంచి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయాలని సూచించారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com